విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, మార్చి 2024

ఘనంగా బసవేశ్వర వాహనోత్సవం

విశాలాంధ్ర - ఉరవకొండ: ఉరవకొండ గవిమఠం శ్రీస్థిత చంద్ర మౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారం రాత్రి బసవేశ్వర వాహనో త్సవం ఘనంగా జరిగింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని బసవేశ్వరుడిపై ఉంచి చిన్న రథంలో ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించి, పూజల అనంతరం యథాస్థానానికి చేర్చారు. బ్రహ్మోత్సవాల్లో బసవేశ్వరుడి ఉత్సవం ముఖ్యమైనదే కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గవిమఠం పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్ర స్వామి, ఉత్తరాదికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం పీఠాధిపతి శ్రీకల్యాణి స్వామి,సహాయ కమిషనర్ చిట్టెమ్మ, ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంఘం నాయకులు, అర్చకులు, సిబ్బంది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఐదుకల్లు అటవీ ప్రాంతంలో చిరుత మృతి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం నియోజకవర్గం లోని ఐదుకల్లు అటవీ ప్రాంతంలో చిరుత మృతి చెందింది. వారం కిందట అనారోగ్యంతో చిరుత మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. వన్యప్రాణులకు తాగునీటి వసతి లేక మైదాన ప్రాంతంలోకి వచ్చి వ్యవసాయ పొలాల్లో నీరు తాగి పోతున్నాయని రైతులు చెప్తున్నారు. ఇటీవల కరెంటు కొరత కారణంగా బోరు బావుల్లో నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నా మని చిరుతలు, ఎలుగుబంట్లు, జింకలు అటవీ ప్రాంతం నుంచి బయటికి వచ్చి దాహంతో అనారోగ్యానికి గురవుతున్నాయని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఐదుకల్లు అటవీ ప్రాంతంలో వారం కిందట మృతి చెందిన చిరుతను గుర్తించామని, పోస్టుమార్టం నిర్వహిస్తే అనారోగ్యానికి గురైనట్లు గుర్తించామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగే నాయక్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సన్మానం

విశాలాంధ్ర -శింగనమల: మండలంలో చురుకుగా పనిచేసిన కార్యకర్తలను జగనన్న గుర్తించి పదవులు కేటాయించి నందుకు సంతోషంగా ఉందని నూతన పదవులు స్వీకరించిన వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లిగల్లు గ్రామానికి చెందిన తప్పెట వెంకటనారాయణ, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బండి లలిత కళ్యాణి, వైసిపి ఏసీ సెల్ జిల్లా కార్యదర్శి మంత్రి గారి వీరాంజనేయులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ, మండల యూత్ కన్వీనర్ బెస్త ప్రసాద్ మండల జేసియస్ కన్వీనర్ వెంకట రమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓబుళపతిలు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రామాలయంలో శింగనమల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో వారందరిని డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరాంరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

హనుమాపురంలో ఇంటింటికి మెట్టు

విశాలాంధ్ర - డి.హీరేహాళ్: మండల పరిధిలోని ఎం. హనుమాపురంలో సోమవారం ఇంటింటికి మెట్టు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కుమారుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి హాజరైయారు. ముందుగా మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మురడి ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటి ఇంటా తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా ఫలకరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, హనుమాపురం శివరామిరెడ్డి, హనుమాపురం సర్పంచ్ క్రిష్ణవేణి, బీమిరెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్, సందీప్‌పాటిల్, రహంతుల్లా, కల్యం సురేష్, నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ జెండాలు తొలగింపు

విశాలాంధ్ర - తాడిపత్రి: పట్టణం లోని అశోక్ పిల్లర్ వద్ద సోమ వారం మున్సిపల్ ప్లానింగ్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాష ఆధ్వర్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీ జెండాలు తొలగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం పట్టణంలో ఎక్కడైనా రాజకీయ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు గాని ఉండకూడదన్నారు. పట్టణంలో ప్రముఖుల కాంస్య విగ్రహాలకు కూడా ముసుగులు వేసి నిబంధనలు పాటిస్తున్నామన్నారు. తమ సిబ్బంది పట్టణ మంతా కలయ తిరిగి వాల్ పోస్టర్లు తొలగిస్తున్నారన్నారు. ప్లానింగ్ సిబ్బంది రామాంజనేయులు, గోపాల్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

అగాపే వృద్ధాశ్రమంలో మంచాల పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమం నందు వృద్ధులకు మంచాల పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా కేంద్రంలో నివాసముంటున్న ఈటె ఇజ్రాయిల్ (రిటైర్డ్ జిల్లా పరిషత్ సూపరిండెంట్) ఆయన భార్య సుశీలమ్మ కుమారుడు దినేష్ కోడలు రాణి వీరి కుటుంబం ఆశ్రమంలోనే వృద్ధులకు మంచాలు లేవని గుర్తించి మానవతా దృక్పథంతో దాదాపు 22 వేల రూపాయలు విలువచేసే ఆరు ఇనుప మంచాలను ఆశ్రమానికి ఇచ్చారని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా వీరి కుటుంబం భవిష్యత్తులో వృద్ధులకు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

టెండర్లలో ఎలాంటి అవకతవకులు జరగలేదు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నా హెూబి లం లక్ష్మీనరసింహ స్వామి దేవస్థా నానికి సంబంధించి నూతన రథం నిర్మాణం టెండర్ల విషయంలో ఎలాంటి అవకత వకులు జరగలేదని ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. విజయ్ కుమార్ తెలిపారు. సోమ వారం పెన్నోహెూబిలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని సామాజిక మాధ్య మాలలో రథం నిర్మాణం టెండర్లలో కోటి రూపాయలు స్వాహా అనే వైరల్ అవుతున్న సమాచారం అవాస్తవ మన్నారు. దేవ స్థానంపైన దురుద్దేశంతో కొంత మంది పని కట్టు కొని దుష్ప్రచారం చేస్తున్నారని తెలి పారు. దేవ స్థానం రథం నిర్మాణం టెండర్ రూ,1,78 27626 మాత్రమేనని అయితే జీఎస్టీ తదితర చెస్సులను ప్రభుత్వానికి చెల్లిం చాల్సి ఉంటుందని అన్ని కలిపి రూ. 2.30 కోట్ల రూపాయలతో నూతన రథం నిర్మాణానికి అంచనా వేయడం జరిగిందన్నారు. ఇది టెండర్ విలువ కాదన్నారు. ఇది కూడా సింగల్ టెండర్ కాదని ఇద్దరు పాల్గొన్నారని రివర్స్ టెండర్ ద్వారా దక్కించుకోవడం జరిగింద న్నారు. చందాదారుల నుంచి వసూలు చేసిన మొత్తం రథం నిర్మాణానికి వాడుకోలేదని నిర్మాణం సందర్భంలో దేవదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం వారు ఎం బుక్ నమోదు చేసిన తర్వాత పై అధికారుల ఆమోదంతో కాంట్రాక్టర్‌కు బిల్లు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదని భక్తుల మనోభావాలను దెబ్బతీయడానికి ఇలాంటి ప్రచారాలు చేయడం మంచిది కాదన్నారు.

పూడికతీతతో పెరిగిన చెరువుల సామర్థ్యం

విశాలాంధ్ర-కణేకల్లు: శతాబ్దాల చరిత్ర కలిగిన కనేకల్లు చిక్కణ్ణేశ్వర చెరువులో పూడికతీత పనులను తన హయాంలో చేపట్టామని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా కనేకల్లు చెరువుపై సోమవారం ఆయన 49వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. వందల ఏళ్ల కిందట నిర్మించిన చెరువులో పూడిక పేరుకుపోయి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. తద్వారా ఆ చెరువు ఆయకట్టు అవసరాలు తీరక రైతులు ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. టీడీపీ హయాంలో చెరువులో పూడిక తీత పనుల కోసం రూ.2 కోట్లు మంజూరు చేశామన్నారు. చాలావరకు పనులను చేశామన్నారు. కనేకల్లు ప్రాంత రైతుల విజ్ఞప్తి మేరకు రెండో పంటకు సాగునీరు అందించడం కోసమే పూడిక తీతపై ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. రైతుల కోసం వేదవతి నది గర్భంలో సబ్ సర్ఫేస్ డ్యాములను కూడా నిర్మించామన్నారు. రైతు మేలు కొరకు చంద్రబాబు ఆశీస్సులతో ఆనాడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రైతు బాగు కోసం ఒక్కటైన మంచి చేసిందా అని ప్రశ్నించారు.

అనంత ఎన్నికల బరిలో సీపీఐ పోటీ

▶ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గం తీర్మానం

విశాలాంధ్ర - అనంతపురం బ్యూరో: అనంతపురం అర్బన్ స్థానానికి సిపిఐ పోటీ చేయాలని ఆదివారం సిపిఐ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గం తీర్మానించినట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ తెలిపారు. ఈ ప్రతిపాదనలో అనంత జిల్లా అభ్యర్థులుగా జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి పేర్లను ప్రతిపాదన చేసి రాష్ట్ర పార్టీకి ఇవ్వడం జరిగిందన్నారు. రానున్నటువంటి ఎన్నికల్లో కలిసి వచ్చే కాంగ్రెస్, సిపిఎం పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర కార్యదర్శి చెప్పడం జరిగిందన్నారు. సి పి ఐ అభ్యర్థిని ప్రకటించిన వెంటనే వారిని గెలిపించే దిశగా పని చేస్తామన్నారు. జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నిర్ణయాన్ని అనంతపురం జిల్లా సిపిఐ తప్పక పాటిస్తూ ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో ముందుండాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతపురం బ్యూరో: అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా నుంచి వచ్చిన 94 ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఇద్దరు ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల ప్రకారం సజావుగా ఎఫ్.ఎల్.సి కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈనగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, డీపీఓ ప్రభాకర్ రావు, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, బీఎస్పీ అంజయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజక వర్గం గాజుల మల్లాపురం గ్రామంలో ఆదివారం హరిజన లింగన్న కు చెందిన నివాసం ఉంటున్న గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమయింది. ఈ సంఘటనలో దాదాపు రూ.2.50 లక్షల రూపాయల విలువచేసే సామగ్రి, బంగారు, వెండి, వస్తువులు, తిండి గింజలు, బట్టలు ప్రమాద ఘటనలో కాలిపోయాయి. విషయం తెలుసుకున్న విడపనకల్లు ఎంపీపీ కరుణ పుష్పవతి సోమవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 15వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయాన్ని ఉరవ కొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి దృష్టి తాము తీసుకెళ్లామని ఆయన కూడా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు భీమిరెడ్డి, డిష్ వెంకటేష్, షణ్ముఖ గౌడ్, దాసరి వెంకటేశు, హంపయ్య, ఉమా శంకర్, రాజశేఖర, కావలి వెంకటేశులు, వన్నారెడ్డి, శంకర్ గౌడ్, పాల్తూరు ఆనంద్ రాజు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామంలో సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన బయట తిరగడం వలన వడదెబ్బ తగులు తుందని కనుక ప్రజలు ఉదయం పది గంటల నుండి సాయంత్రం వరకు బయట ఎండలో తిరగ రాదని సూచించారు, ఆరుబయట ఎక్కువ సమయం పని చేయడం వలన వడదెబ్బ తగులుతుందని తెలిపారు. తీవ్రమైన తలనొప్పి తీవ్రమైన జ్వరం మగతగా ఉండడం అధికంగా దాహం వేయడం వంటి లక్షణాలు వుంటాయని తెపిపారు. ఇలాంటి వడదెబ్బ లక్షణాలు ఉన్నవారిని వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి విసనకర్ర తో విసరాలని ,తాగగలిగితే ఓఆర్ ఎస్ ద్రావణం తపుతూ వెంటనే వైద్యుల వద్దకు చేర్చాలని సూచించారు. ఎండాకాలం లో జనం బయటకు వెళ్ల వలసిన అవసరం ఉంటే కాలికి చెప్పులు ధరించి గొడుగు వాడాలని వెంట నీరు తీసుకెళ్లాలని, మద్యపానం, ధూమపానం మసాలా తిండి మానాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సి ఓ, భగవాన్ దాస్ సిహెచ్ఓ లు హిమబిందు, భవాని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్త సుజాత 104 సిబ్బంది సురేష్, హెూన్నూర్ స్వామి పాల్గొన్నారు.

అప్రకటితవిద్యుత్, కోతలతోఅల్లాడుతున్న ప్రజలు

• విష జ్వరాలతోతల్లడిల్లుతున్న ప్రజలు

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఒకపక్క ఉక్కపోత- మరోపక్క దోమలబెడదతోప్రజలు, విష జ్వరాలతోడెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, వ్యాధులతో ప్రజలుఅల్లాడుతున్నారు, కరెంట్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియదు అప్రకటితవిద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు, వేసవిలో ఎండల తీవ్రత అధికమవడంతో ఉక్కపోతలతో అల్లాడుతుంటే దోమల బెడద అధికంగా ఉంది, దోమల వల్ల అనేక అంటు వ్యాధులు ప్రబలిపోతున్నాయి, విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు, ప్రజలు ఇంత ఇబ్బందుల పాలవుతున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేకుండా వారి పద్ధతినివారు పాటిస్తూ విద్యుత్ కోతలు విధిస్తున్నారు. విద్యార్థులకు ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు ఉన్నందున వారిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ కోతలు తగ్గించి అంతరాయం లేకుండా సక్రమంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

సజావుగా పది పరీక్షలను నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : 10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమ వారం అనంతపురం నగరంలోని మొదటి రోడ్‌లో ఉన్న శ్రీ శారదా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగం సహాయ కమీషనర్ గోవింద్ నాయక్, ఇన్విజీలేటర్లు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

2495 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-అనంతపురము అర్బన్ : పదవ తరగతి పరీక్షలు సోమ వారం ప్రశాంతంగా అనంతలో ప్రారంభమయ్యాయి. గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. సిబ్బంది హాల్ టికెట్లు పరిశీలించి కేంద్రాలలోకి అనుమతించారు. 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలల్లో 34074 మంది విద్యార్థులు31579మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. 2495మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖధికారి బి. వరలక్ష్మి ఓ ప్రకటనలో తెలియజేశారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా కంబదూరు మండలం అండేపల్లిలో తాగు నీటి కోసం మహిళలు రోడ్డు ఎక్కారు. వారం రోజులుగా గ్రామంలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని మహిళలు వాపోయారు. కళ్యాణదుర్గం, కంబదూరు ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా ముళ్ళకంపులు వేసి నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల దగ్గర చర్చించారు. శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంలో భాగంగా మా గ్రామానికి తాగునీటి సరఫరా అవుతుందని అయితే కార్మికుల సమ్మె కారణంగా నీళ్లు వదలడం లేదని స్థానిక మహిళలు వాపోయారు. సంబంధిత అధికారులతో చర్చించిన పోలీసులు రేపటిలోగా తాగునీటి అవసరాన్ని తీర్చుతామని భరోసా ఇవ్వడంతో నిరసనకారులు ఆందోళన విరమించారు.

అభివృద్ధిలో యువ ఇంజనీర్ల పాత్ర కీలకం

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: గ్రామాల అభివృద్ధిలో యువ ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనదన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ వి.సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్ అధికారి డా.జి మమత లో ఆధ్వర్యంలో రాప్తాడు మండలం రామనెపల్లి గ్రామం లో కార్యక్రమం చేపట్టారు. సుస్థిర అభివృద్ధిలో కమ్యూనిటీ సభ్యులతో వాలంటీర్లు గ్రామ అభివృద్ధికి చేయూతను ఇవ్వనున్నారు. అనంతరం ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. సమాజ సేవ నిర్మాణానికి, స్ఫూర్తి భావనతో కృషి చేయాలని కోరారు. వారం రోజులు పాటు గ్రామాభివృద్ధిలో పాల్గొననున్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామనికి చెందిన రామకృష్ణ రెడ్డి తోపాటు, పలు కుటుంబాలు వై యస్ అర్ కాంగ్రెస్ పార్టీ లోకి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం చేరారు అనంతరం గ్రామస్తులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణ లత, మాజీ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి,ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్,బ్రహ్మానంద రెడ్డి ఎంపీటీసీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భానుడి ప్రతాపంతో ముదురుతున్న ఎండలు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల వ్యాప్తంగా ఎండలు తీవ్రతరం కావడంతో ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారు, ఉదయం 10 గంటల నుండిసాయంకాలం 5 గంటల వరకు ఎండలు తీవ్రంగా ఉండడంతో అత్యవసరాలు మినహా ప్రజలు బయటకు వెళ్లలేకపోతున్నారు, ఉష్ణతాపం, ఉక్కపోతతో జనాలు ఉక్కిరి బిక్కిరి వుతున్నారు, మండల వ్యాప్తంగా ఉన్నఫలంగా ఉష్ణోగ్రతలు పెరుగుతూనేఉన్నాయి, ప్రజలు ఎండలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక

విశాలాంధ్ర-ఉరవకొండ: వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మతి హనుమంతరెడ్డి నియమితులయ్యారు. శనివారం వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం చేసిన శ్రమను గుర్తించి వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తనకు ఇంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికు తన ఎంపికకు సహకరించిన ఉరవకొండ వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి. యువనేత వై ప్రణయ్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

తలారి రంగనాయకులు, రాజాను పరామర్శించిన బొంబాయి, కాసా

విశాలాంధ్ర-యాడికి : యాడికి మండల కేంద్రానికి చెందిన తలారి రంగనాయకులు, రాజ గత వరం మహాశివ రాత్రి సందర్భంగా కోన రామలింగేశ్వర స్వామి సన్నిధికి వెళుండగా మార్గ మధ్యంలో కోన ఉప్పలపాడు గ్రామ సమీపాన రెండు బైకులు ఢీ కొనడంతో తీవ్ర గాయలతో అనంతపురం పావని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న రంగనాయకులు, రాజను సోమవారం యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ఎస్సీ సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, పెద్దరాజు, దూద్ వలి పాల్గొన్నారు.

జిల్లాకోర్టు ఏర్పాటుకు హైకోర్టు సానుకూలం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటుకు హైకోర్టు సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది జనవరి నెల 26 వ ప్రశాంతినిలయం విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జిల్లా పోర్ట్ పోలియో జడ్జి అయిన మన్మథరావుకు నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో జిల్లా కోర్టు తో పాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏర్పాటు చేయాలని వినతించిన విషయం విదితమే. ఈ నేపథ్యం లో పుట్టపర్తి బార్ అభ్యర్థనను మన్నించిన హైకోర్టు జడ్జి సానుకూలంగా స్పందించారు. టేరిటోరియల్ జ్యూరిసిడిక్షన్ ప్రతిపాదనలు పంపాలని హైకోర్టు లేఖ ఆర్ ఓసి నంబర్ 54/ఈఎన్/2024 తేదీ 20/02/2024 మేరకు పుట్టపర్తి బార్ వినతి పత్రాన్ని జతపరుస్తూ జిల్లా కోర్టు తో పాటు సీనియర్ సివిల్ డివిజన్ కోర్టు విస్తృతపరచడానికి అవసరమగు సమగ్ర ప్రతిపాదనలు పంపాలని జిల్లా జడ్జి ను సదరు లేఖ ద్వారా ఆదేశించారు. దీంతో జిల్లా జడ్జి సదరు లేఖను ఉటంకిస్తూ పుట్టపర్తి బార్ నుండి (టేరిటోరియల్ జ్యూరి సిడిక్షన్) ఏర్పాటుకు ప్రాదేశిక పరిధి తో కూడిన మండలాల వివరాలు క్రిమినల్ సివిల్ కేసుల వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందజేయాలని కోరడం జరిగింది. దీంతో సోమవారం పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి అధ్వర్యంలో పుట్టపర్తి బార్ అసోసియేషన్ సభ్యులు లెక్కల యదు భూషన్ కృష్ణప్రసాద్ తో కూడిన బృందము జిల్లా జడ్జి శ్రీనివాస్ ను కలసి ప్రతిపాదనలతో కూడిన లేఖను అందజేయడం జరిగింది. ప్రధానంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు ప్రక్రియలో ప్రస్తుతం ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో ఉన్న పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం తో పాటు గోరంట్ల నల్లమాడ ఓబులదేవుర చెరువు అమడగురు మండలాలను కలుపుతూ ప్రాదేశిక పరిధితో కూడిన సీనియర్ సివిల్ డివిజన్ కోర్టు ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు జిల్లా జడ్జి దృష్టికి ప్రతిపాదనలతో నివేదించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి బార్ సభ్యుల తో పుట్టపర్తి లో కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటుకు హైకోర్టు సానుకూలంగా ఉందని . ఇందుకోసం డిటైల్డ్ రిపోర్ట్ ను పంపాలని అదేశించియున్నారని వివరించారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఏర్పాటుకు పది ఎకరాలు కేటాయించాలని జిల్లా కలెక్టరు కు లేఖ ను కూడా పంపామన్నారు. అయితే కలెక్టర్ కార్యాలయం నుండి స్పందన కనపరచడం లో జాప్యం నెలకొంటోందని తెలిపారు కోర్టు పనితీరును బార్ సభ్యులతో జడ్జిఅడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు.

టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీకి ఘన సత్కారం

విశాలాంధ్ర-శింగనమల: సింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీని కలిసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, శింగనమల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీని అనంతపురంలోని ఆమె స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మనమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మన మధ్య ఏ చిన్న సమస్యలు వచ్చినా ఒక కుటుంబం లాగా సర్దుకొని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మన నియోజకవర్గాన్ని కానుకగా మన అధినాయకులు నారా చంద్రబాబు నాయుడుకి ఇవ్వాలని అలాగే ఏ విషయమైనా నా దృష్టికి తీసుకుని వస్తే ఆ సమస్యను మనం కూర్చొని మాట్లాడుకుందామని మనం అందరం ఎన్నికలకు సన్నద్ధం కావాలని ప్రతి గ్రామంలో నాయకులందరినీ కలుపుకొని పని చేయాలన్నారు, దండు శ్రీనివాసులు మాట్లాడుతూ శింగనమల మండలంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపించ డానికి తన వంతుగా కృషి చేస్తానని గౌరవ సభకు చంద్ర బాబు నాయుడుని ముఖ్య మంత్రిగా చేసుకొనే విధంగా మనందరం కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్య క్రమంలో తెలుగు యువత అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, దాసరి గంగాధర్,మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, తెలుగు రైతు విభాగం అనంతనేనిచౌదరి, నాగేశ్వర రెడ్డి, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు బెస్త అమర్,వాణీజ్యవిభాగం దేరంగుల శంకరయ్య, మైనారిటీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వహకార్యదర్శి మహ్మద్ గౌస్, ప్రసాద్ నాయక్ జంగంశెట్టినవీన్, యునిట్ ఇంచార్జీ దండు ప్రకాష్, సూరి, సతీష్ రాయల్, రాజబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, నరసింహ నాయక్, పుల్లయ్య,గడ్డం నారాయణ, జడేజా, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, మార్చి 2024

ప్రజాగళం విజయం - కూటమిదే అధికారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పార్థసారథి సోమవారం మాట్లాడుతూ జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ నిర్ణయించుకుందనీవైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారు. జగన్‌రెడ్డి హయాంలో ఆంధ్ర ప్రదేశ్ సర్వనాశనం. వైఎస్సార్ సీపీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలు వేరు కాదు. ఈ రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందినవి. జగన్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు, జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలి. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. రాష్ట్రంలోని వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు. జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వారికి అర్థమైంది.కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేసింది. 2019 లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను అడ్డుకుంది. వైసీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయి. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతి లకు మారుపేరుగా మారింది. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టింది. రాబోయో ఎన్నికల్లో తెదేపా జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాబోతున్నాయని తెలిపారు.

మొదటిరోజు సజావుగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 10 పరీక్షా కేంద్రాలలో మొదటి రోజు సోమవారం పరీక్షలు సజావుగా నిర్వహించామని ఎంఈఓ-1 రాజేశ్వరి దేవి, ఎంఈఓ-2 గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 10 పరీక్షా కేంద్రాలను డీఈఓ మీనాక్షి దేవి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ 10 పరీక్ష కేంద్రాలలో మొత్తము 2,652 మందికి గాను 2,544 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 108 మంది విద్యార్థులు హాజరు కాలేకపోయినారని వారు తెలిపారు. మొత్తం మీద 95.9 శాతము హాజరు కావడం జరిగిందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో వెలుతురు వచ్చే విధంగా, తాగునీటి వ్యవస్థ, వైద్య వ్యవస్థ, పోలీసు వ్యవస్థ తదితర ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు.

పవిత్రతకు నిలయం ఖాద్రీ క్షేత్రం

• 800 ఏళ్ల చరిత్ర కలిగిన దివ్య క్షేత్రం • నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కదిరి: దేశంలోనే నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా కదిరి లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి పక్షం (15) రోజులపాటు అంగరంగ వైభవంగా సాగనున్నాయి. ప్రతి ఏటా పాల్గుణ మాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తారు. శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహుడు ప్రహల్లాదుని నమ్మకాన్ని నిలిపేందుకు స్తంభం నుంచి ఉగ్రరూపుడే ఉద్భవించాడు. భగవంతునిపట్ల చులకన భావం కలిగిన హిరణ్య కశిపుని దురహంకారాన్ని అణచేందుకు అతని తనయుడి మొరాలకించిన మహా విష్ణువు నరసింహ రూపందాల్చి తన భక్త శిఖామణికి ప్రసన్నుడయ్యాడు. హిరణ్య కశిపుని సంహారం అనంతరం శ్రీఖాద్రీ క్షేత్రంలో శ్రీదేవి భూదేవి వసంత వల్లభుడు ప్రహల్లాద సమేతు డై భక్తులకు దర్శనమిస్తున్నారు. దక్షిణ భారత దేశంలోని నవ నరసింహ క్షేత్రాలు ఒకటైన ఖాద్రీ క్షేత్రంలో నిత్య పూజ కైంకర్యాలతో దేదీప్యమానమై భక్తుల పూజలందు కొంటున్నారు. స్వయంభువుగా కొలువు దీరిన స్వామి క్షేత్రం పవిత్ర తీర్థాల నిలయమై వర్ధిల్లుతుంది. పుణ్య తీర్థాలలో సప్త ఋషులు తపమాచరించి దైవానుగ్రహం పొందాలని స్థల పురాణం చెబుతుంది.

ప్రత్యేకత కలిగిన మూల విరాట్టు : నారసింహ కదిరిలో స్వయంభుగా వెలసిన శ్రీవారు ప్రహల్లాద సమేత గర్భాలయంలో కొలువు తీరారు. అష్టభుజుడైన నారసింహుడు దుష్ట రాక్షసుడైన హిరణ్య కసిపుడిని తన తొడలపై పరుండ పెట్టుకొని రెండు హస్తాలతో రాక్షసుడి శిరస్సు పాదములను అదిమి పట్టి మరో రెండు హస్తాలతో రాక్షసుడి వక్ష స్థలాన్ని చేదిస్తుండగా మిగిలిన నాలుగు హస్తాల్లో శంకు, చక్ర, ఖేద్య, ఖడ్గములను ధరించి ప్రహల్లాద సమేతముగా దర్శనమిస్తారు. శ్రీదేవి భూదేవి అమ్మవార్లు శ్రీవారి గర్భాలయానికి ఎడమ భాగానా మరో ఆలయంలో కొలువుదీరారు. నిత్య అభిషేకాల అనంతరం శ్రీవారి వక్ష స్థలం నుంచి స్వేద బిందువులు ఉద్భవించడం మరో ప్రత్యేకత.

నేటి నుండి పక్షం రోజులు తిరునాళ్ళు (మార్చి 19 నుంచి ఏప్రిల్ 2 వరకు): 19న అంకురార్పణ,20న కళ్యాణోత్సవం, 21న హంస వాహనం,22న సింహ వాహనం, 23న హను మంత వాహనం, 24న బ్రహ్మ గరుడోత్సవం, 25న శేష వాహనం, 26న సూర్య చంద్ర ప్రభ ఉత్సవం, 27న మోహిని ఉత్సవం 28న ప్రజా గరుడో త్సవం, 29న గజ వాహనం, 30 నబ్రహ్మ రథోత్సవం (తేరు), 31న అశ్వ వాహనం, ఏప్రిల్ 1న తీర్థవాది, 2న పుష్ప యాగోత్స వంతో బ్రహ్మోత్స వాలు ముగుస్తాయి.

సమీప ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు : 1. ప్రజా కవి యోగి వేమన జీవ సమాధి 10కిమీ 2. గిన్నిస్ బుక్ రికార్డ్ కెక్కిన (ఏడెకరాలు విస్తరించిన) తిమ్మమ్మ మర్రిమాను 25 కిమీ 3.ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయం 5 కిమీ, 4. పాల పాటి దిన్నె ఆంజనేయ స్వామి (ప్రమాణాల స్వామి) 10 కిమీ, 5. హార్సిలీ హిల్స్ ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతం 70 కిమీ,

బస్సు సౌకర్యం : అనంతపురం నుండి 85 కిమీ, పుట్టపర్తి నుండి 35కిమీ, తిరుపతి నుండి 190 కిమీ, బెంగళూరు నుండి 180 కిమీ దూరంలో ఉంది.

ఉమ్మడి జిల్లాకు విభాగ కార్యదర్శి, పట్టణ అధ్యక్షులుగా ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 16, 17వ తేదీలలో తిరుపతి నగరంలో జరిగిన విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత సమావేశంలో భాగంగా శ్రీ పులిచెర్ల వేణుగోపాల్ ను శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా వారు అందించిన సేవలను పరిగణలోనికి తీసుకొని వారిని అనంతపురం పుట్టపర్తి ఉమ్మడి జిల్లాకు విభాగ కార్యదర్శిగా ఎంపిక చేశారు, అదేవిధంగా ధర్మవరం పట్టణ అధ్యక్షులుగా సేవలు అందించిన పోలిశెట్టి వెంగమునిను శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ సిద్ధాంతాలను సనాతన ధర్మాన్ని సమాజానికి అందించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విహెచ్పి ధర్మవరం కార్యకర్తలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రనికి టీవీ వాటర్ ఫిల్టర్ దాతృత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని ఆల్విన్ కాలనీ అంగన్వాడి కేంద్రానికి ఎస్బిఐ బ్యాంకు టీవీ , వాటర్ ఫిల్టర్,ఓవర్ హెడ్ ట్యాంక్, సమకూర్చి వారి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ ఎం వెంకటేశ్వర్లు విచ్చేశారు. పిల్లలు,గర్భిణీ బాలింతలు ఉపయోగించుకొనే కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం తనకు ఇదే మొదటి సారి అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంకా మున్ముందు ఈ సహకారం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రామయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ శాంతలక్ష్మి, సూపర్వైజర్స్ పుష్పలత, సుజాత,అంగన్వాడి వర్కర్ రాజేశ్వరి, అంగన్వాడి హెల్పర్ ఎస్ మాబున్నీసా, స్థానికులు శ్రీనివాస్ రెడ్డి తల్లులు చిన్నారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. దాతలకు మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి సిడిపిఓ, సిబ్బంది తల్లులు కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న హాయంలో మహిళలకు పెద్దపీట

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ కార్యాలయంలో సోమవారం సోమదేపల్లి పట్టణంకు సంబంధించిన 30 కుటుంబాలు వారు టీడీపీ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలో చేరిన అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి ఉషాశ్రీచరణ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర సోమందేపల్లి జడ్పిటిసి అశోక్, స్థానిక సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి ఉప సర్పంచ్ వేణు గోపాల్,మండల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ అభ్యర్థి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలకప్ప ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడుతూ ఈ గ్రామం మా అమ్మ జన్మించిన గ్రామం కావున నన్ను మీ ఇంటి మనిషిగా మీరందరూ గుర్తించుకొని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ డిఎల్‌యంజార్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు పాండు, నిరంజన్ స్వామి, మంజునాథ్ స్వామి, లింగరాజు, గుడ్డదహళ్లి నాగరాజు, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ విజయవంతం

విశాలాంధ్ర - ధర్మవరం: యుటీఎఫ్ రాష్ట్ర ప్రచురణాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి 2024లో రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్స్ విజయ వంతం కావడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగిన తెలుగు పరీక్షల్లో 84 మార్కులకు గాను యుటిఎఫ్ మోడల్ పేపర్స్ నుండి 63 మార్కుల ప్రశ్నలు నేరుగా రావడం జరిగిందని తెలిపారు. ఈ 63 మార్కులతో పాటు ఇతర అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మరొక 16 మార్కులు రావడం జరిగిందన్నారు. ఈ మోడల్ పేపర్స్ రచయిత ఎస్.ఎస్. నాయుడుకు ఎస్, జయ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: మండల పరిధిలోని గోవిందు రాజులపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల హెచ్ఎం శ్రీదేవి పేర్కొన్నారు. గోవిందరాజుల పల్లి గ్రామంలోని పోరెడ్డి నాగిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పోరెడ్డి ఓబుల్ రెడ్డి విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్ర రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామక్రిష్ణ యాదవ్‌ను టీడీపీలోకి ఆహ్వానించిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - అగళి: అగళి మండలం మాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ యాదవ్ ను సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ లోకి రావాలని ఆహ్వానించారు. గతంలో తెలుగుదేశం పార్టీ లో జడ్పీటీసీ గా గెలుపొందిన రామక్రిష్ణ యాదవ్ ఆతరువాత జరిగిన పరిణామాల దృష్ట్యా అయన వైకాపా లోకి చేరిన విషయం తెలిసిందే. మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయులు డాక్టర్ సునీల్ కుమార్ ను ప్రకటించిన నేపథ్యంలో అయన కు మద్దత్తు గా పార్టీ లో చేరి అయన గెలుపుకు కృషి చేయాలని కోరుతూ సోమవారం ఉదయం రామక్రిష్ణ తోటలో వున్నా అతనిని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఆహ్వానించారు. పార్టీలోకి ఆహ్వానించిన వారిలో మాజీ కన్వీనర్ గోవిందప్ప, మాజీ కో ఆప్షన్ సభ్యులు రంగప్ప, అల్లిఖాన్, ఎంపీటీసీ నాగోజప్ప, మాజీ ఎంపీటీసీ సత్రప్ప, సీనియర్ నాయకులు సితన్న, సన్నప్ప, చిదా నందప్ప, రామచంద్రప్ప, ముకుంద యాదవ్, రఘు, గంగాధర్, సంపత్కుమార్, సోమశేఖర్, బిడ్డే కాంత, తిమ్మన, పూజరప్ప, రంగనాథ, మలేషప్ప, ఉమేష్, చిక్కపయ, ప్రవీణ్, అశోక్, నాగరాజు, సురేష్, అంజయ్య, లింగరాజు, మహేష్, నింగన్న, నందీశ్, ఛిమారాజు, జయరంగ, శంకరేశ్, జనసేన నాయకుడు హరీష్, రఘు, మంజునాథ్ ఉన్నారు.

సానుభూతి మాటలు నమ్మి మోసపోవొద్దు

విశాలాంధ్ర-కదిరి: ప్రజల సానుభూతి పొంది వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కొంత మంది నాయకులు చెప్పే మాటలు వినకుండా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఎన్ని కల్లో ఓట్లు వేయాలని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. సోమవారం పివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన టిడిపి నాయకులు నాయకులతో కలిసి వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న వేదింపుదల వల్ల పారిశ్రామిక వేత్తలు,పొరుగు రాష్ట్రాలకు తరలివెళుతున్నారని అందుకు జగన్ మోహన్ రెడ్డి పాలనకు స్వస్తి పలకాలని వివరించారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యప డుతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా తెలుగుదేశం, భాజపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరించాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం తెలుగు దేశం,జనసేన,బిజెపి కూటమితో మనమంతా రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా కందికుంట యశోదదేవిని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సుమారు ఐదేళ్ళ జగన్ పాలనలో అన్నివర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకే టీడీపీ,జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తా మని మన నాయకులు హామీని ఇచ్చారని వారు గుర్తుచేసారు. గ్రామంలో సమస్యలు తిష్టవేసి కూర్చున్నా పట్టించుకోని పరిస్థితులలో స్థానిక వైకాపా నాయకులు ఉన్నారని ఆరోపించారు. స్థానిక వైకాపా నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని నియోజకవర్గ ప్రజలంతా జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపితానికి కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సత్యసాయి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సత్యసాయి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కదిరప్ప ,మైనార్టీ ఉపాధ్యక్షులు షామీర్ తెలిపారు. కొత్త చెరువులో ప్రచారంలో భాగంగా మండల కన్వీనర్ బెల్లం నజీర్, నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్నందున ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను పార్టీ ప్రకటించిన వెంటనే వారి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. గతంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు ఇంటింటా తిరిగి తెలియ చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి మరువలేనిది అన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టోని ప్రవేశపెట్టిందన్నారు, మేనిఫెస్టో లో చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్, మోహన్, జగదీష్, షమీవుల ,ఆనంద కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసిల్దార్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు బ్యానర్లు గోడలకు ఎటువంటి రాతలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు గడువు ఉన్నట్లు వారు తెలిపారు. త్వరలో కొత్త ఓటర్ల జాబితాను కూడా ప్రకటిస్తామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ నేతలు మోడల్ కోడును తప్పక పాటించాలని తెలిపారు. ఇప్పటికే పట్టణంలోనూ వలు గ్రామాలలోనూ ఎన్నికల నిబంధనలు ప్రకారం అన్నియు కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ఫిర్యాదులను 1950కు చేయవచ్చునని తెలిపారు.

త్వరలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : వారం రోజుల్లో తమ భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయం ప్రకటిస్తామని వైసిపి నేతలు ప్రకటించారు. సోమవారం గోకుల్ సూపర్ బజార్ అతిథి గృహంలో ఆ పార్టీ నాయకులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, పాముదుర్తి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర రెడ్డి తనయుడు ఇంద్రజీత్ రెడ్డి, లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, పాముదుర్తి సర్పంచ్ కృష్ణమూర్తి వారి అనుచరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తాము వైసీపీ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశామని, పలు సేవా కార్యక్రమాలు చేశామన్నారు. 2014లో సోమశేఖర్ రెడ్డి ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి టిక్కెట్టు ఇవ్వరాదంటూ అధిష్టానం దృష్టికి తెచ్చామన్నారు. తిరిగి ఆయనకు టికెట్టు ఇచ్చే ముందు తమను అధిష్టానం పరిగణించకుండా అవమానించారన్నారు. టికెట్టు కేటాయించి రెండు రోజుల తరువాత అధిష్టానం నుంచి ఈరోజు పిలుపు వచ్చిందన్నారు. అధిష్టానం ఏం చెబుతుందో చూసి ఆ తరువాత తమ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

చలివేంద్రమును ప్రారంభించిన డీఎస్పీ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ నందు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రమును పెనుకొండ డిఎస్పి బాబ్జాన్ సైదు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. డి.ఎస్.పి బాబ్జాన్ సైదు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, తధానంతరం డి.ఎస్.పి బాబ్జాన్ సైదు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, మండలం నుంచే కాకుండా చుట్టుపక్కల అనేక ప్రాంతాల నుండి ప్రతిరోజు పనుల నిమిత్తం ప్రజలు రావడం జరుగుతుంది. ప్రజల యొక్క దాహార్తిని తీర్చడానికి, చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు డీఎస్పీ బాబ్జాన్ సైదు బహుజన చైతన్య వేదిక అధ్యక్షులైన శివ రామకృష్ణను అభినందించారు. వెంకటేశులు, రామాంజనప్ప,నరేష్ రామకృష్ణ,రొద్దం బాబు, రవికుమార్, నరసింహులు, రామాంజనేయులు, నరసింహులు, హనుమంతు, ఆంద్రూస్, ధను, బహుజన చైతన్య వేదిక యువకులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల అభీష్టం మేరకు సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు జగన్

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రజల కష్టాలను తీసుకుని వివిధ సంక్షేమ పథకాల ద్వారా పరిష్కారం చేసిన మహనీయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో 25, 26, 27, 28 వార్డుల ప్రజలతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. వార్డుల ఇన్చార్జులు మేడాపురం సూరి, మేడాపురం వెంకటేష్, కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, సరితల బాష నేతృత్వంలో జరిగిన ఈ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరో 55 రోజులు ఎన్నికలకు గడువు ఉందని ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చేస్తూ, తాను కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడం జరిగిందని తెలిపారు. తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెరవేర్చడం జరిగిందన్నారు, కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా నవరత్నాల పథకాన్ని అర్హులైన వారందరికీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రిగా విపత్కర పరిస్థితుల్లోనూ ఎక్కే గాని సంక్షేమాన్ని ఆపలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ప్రముఖులు కాచర్ల అంజి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు సరితల ఆశాబి, చందామూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, గోరా కాటీ పురుషోత్తం రెడ్డి, పెనుజూరు నాగరాజు, నాయకులు చాంద్ బాష, అమీర్ బాష, ఉడుముల రామచంద్ర, చెలిమి పెద్దన్న, కత్తి పెద్దన్న, తీర్థాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సంఘం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తదుపరి విశేష కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, అమ్మవారికి పంచామృతాభిషేకము, సాయంత్రం ఉయ్యాల సేవ, మహిళలచే శ్రీ లలితా సహస్రనామ పారాయణము, తదుపరి అమ్మవారికి పల్లకి సేవ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. తొగట కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

పన్నులు చెల్లించి, అభివృద్ధికి పాటుపడండి

విశాలాంధ్ర-ధర్మవరం: మున్సి పాలిటీకి ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పుర పాలక అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ రామ్కు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పన్నులో రూ.8,94,89,254కు గాను 4,43,28,766 వసూలు కావడం జరిగిందని, ఇంకనూ 4,51,60,488 వసూలు కావలసి ఉందన్నారు. అదవిధంగా నీటి పనుల్లో రూ.8,43,36,977 కు గాను 3,40,71,090 వసూలు కావడం జరిగిందని ఇంకను 5,02,65,887 వసూలు కావాల్సి ఉందన్నారు. తదుపరి ఖాళీ జాగా పన్నుల్లో రూ.65,70,653 కుగాను 18,42,509 వసూలు అయిందని, ఇంకనూ 47,28,144 రూపాయలు వసూలు కావలసి ఉందన్నారు. పట్టణ ప్రజలు వ్యాపారస్తులు అందరూ కూడా మొండి బకాయిలు మార్చి 31వ తేదీ లోపల చెల్లించాలని తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన : సీఐ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: వేసవి తీవ్రత కావడంతో ముదిగుబ్బ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ముదిగుబ్బ బస్ షెల్టర్ నందు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ముదిగుబ్బ సిఐ యతీంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచిమండల కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రాంత వాసులకు త్రాగునీటి సౌకర్యం ప్రైవేటు స్కూల్ యజమాన్యం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం సోమగుట్ట సింగారెడ్డి,పివిఎస్ నాయుడు, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ ప్రకటనలు తొలగించండి : ఆర్డీవో

విశాలాంధ్ర-ధర్మవరం: ఎన్నికల నియమావళి అమలోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగస్థలాలలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు ,హోర్డింగులు, కటౌట్లు వెంటనే తొలగించాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ శనివారం సాయంత్రం నుండి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే అమలులోకి రావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తాసిల్దారులకు ఎన్నికల నియమ నిబంధనల సూచనలు తెలపడం జరిగిందన్నారు. ప్రజల నుండి ఎన్నికలకు సంబంధించి నటువంటి ఫిర్యాదులు అందితే వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. సివిజిల్ యాప్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఇచ్చిన గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పేదల సమస్యలపై వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణానికి చెందిన ఇల్లులేని నిరుపేదలు హైకోర్టు ఉత్తర్వుల ద్వారా స్వాధీన స్థలాలలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతుంటే వాటిని అడ్డుకొని కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడడం హైకోర్టు ఉత్తర్వుల ధిక్కరణ కిందకు వస్తుందని హైకోర్టు ధిక్కరణ చర్యల నిమిత్తం హైకోర్టును ఆశ్రయిస్తామని పిటీషన్ దారులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాతపూర్వకంగా మండల తహసిల్దార్ ఉదయ శంకర్ రాజు కి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సోమందేపల్లి మండలం సోమందేపల్లి , గుడిపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే నంబర్ 733, 83ల నందు గల వందలాది ఎకరాల బీడు భూములను 1975 భూ పరిమితుల చట్టం కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో భూమిలేని నిరుపేద దళిత, గిరిజన, బలహీన వర్గాల కుటుంబాలకు పంచాలని అదేవిధంగా ఇప్పటికే సదరి భూమిలో ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదలకు చట్టబద్ధ హక్కుల కల్పించి న్యాయం చేయాలని పేదలతో కలిసి ఏవో బాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ వర్గ సభ్యులు పెద్దన్న హనుమయ్య, గంగాధర్, వెంకట్రాముడు, భవన నాగభూషణ, కొండా వెంకటేశులు, తిప్పన్న, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో